TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com
adaabcyberabad@gmail.com

**విలేకరులు కావలెను**

అనుభవజ్ఞులైన జర్నలిస్టుల సారథ్యంలో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, రెండు తెలుగు రాష్ట్రాలలో
అతితక్కువ సమయంలో గుర్తింపు,
ప్రజాదరణ పొందిన ప్రింట్ - డిజిటల్ పత్రిక
రంగంలో ముందుకు దూసుకువెళుతూ..
అందరినీ ఆకట్టుకున్న,
**'ఆదాబ్ సైబరాబాద్'**
దిన పత్రిక.

1. జిల్లా స్టాఫ్ రిపోర్టర్స్
2. జిల్లా ఫోటో గ్రాఫర్స్
3. ఆర్. సీ ఇన్చార్జులు
4. మండల రిపోర్టర్స్
5. క్రైమ్ రిపోర్టర్స్

అనుభవజ్ఞులకు ప్రాధాన్యం అలాగే నూతన అభ్యర్థులకు అవకాశం కల్పించబడును.

**సంప్రదించాల్సిన నెంబర్**
**8686861338**

| ఎడిటర్ : బిల్లాల్‌పూర్‌సారా శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 43 | బుధవారం, ఆగస్టు 26, 2026 | పేజీలు - 4 | వెల: 5/- |
|---|---|---|---|---|---|
| EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 43 | 26-08-2026 (WEDNESDAY) | PAGES: 4 | RS : 5/- |

## డిజిటల్ పేమెంట్ జర్నీలో యూపీఐ

# టర్నింగ్ పాయింట్?



**న్యూ ఢిల్లీ** దశాబ్దం క్రితం ప్రారంభమైన యూపీఐ దేశ డిజిటల్ చెల్లింపుల ప్రయాణంలో ఓ చారిత్రక మైలురాయని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. 2016 ఆగస్టు 25న ప్రారంభమైన యూపీఐ నేడు దేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు, ఆర్థిక సమ్మిళిత సాధనకు వెన్నెముకగా నిలిచిందని మోదీ వెల్లడించారు. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ప్రారంభమై పదేళ్లు పూర్తయిన సందర్భంగా విస్తృతి, ప్రజల్లోకి చేరిన తీరు ప్రతి భారతీయుడు గర్వపడే అంశమని పేర్కొన్నారు. పదేళ్ల క్రితం యూపీఐ ప్రారంభం కావడం దేశ డిజిటల్ చెల్లింపుల ప్రయాణంలో కీలక మలుపుగా నిలిచిందని 'ఎక్స్' వేదికగా చేసిన పోస్టులో తెలిపారు. యూపీఐని ఉపయోగించడం ద్వారా తమకు ఎదురైన అనుభవాలను పంచుకోవాలని, ఇది తమ రోజువారీ జీవితాలను ఎలా మార్చిందో వివరించాలని ప్రజలను ప్రధాని కోరారు. పదేళ్లలో భారీ వృద్ధినేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) అభివృద్ధి చేసిన యూపీఐ ప్రస్తుతం దేశ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో కీలక భాగంగా మారింది. ప్రారంభమైన సమయంలో పరిమిత స్థాయిలో ఉన్న ఈ సేవ, ఇప్పుడు దేశంలోని కోట్లాది మంది రోజువారీ లావాదేవీలకు ప్రధాన సాధనంగా మారింది. గత పదేళ్లలో యూపీఐ లావాదేవీల సంఖ్య, వాటి విలువ రెండింటిలోనూ భారీగా వృద్ధి నమోదైంది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం, 2016-17 ఆర్థిక సంవత్సరంలో యూపీఐ ద్వారా 1.78 కోట్ల లావాదేవీలు మాత్రమే జరిగాయి. 2025-26 నాటికి ఆ సంఖ్య 24,162 కోట్లకు పైగా పెరిగింది. అంటే కేవలం పదేళ్లలో లావాదేవీల సంఖ్య దాదాపు 13 వేల రెట్లు పెరిగింది. అదే సమయంలో లావాదేవీల మొత్తం విలువ కూడా అనూహ్యంగా పెరిగింది. 2016-17లో రూ.0.07 లక్షల కోట్లుగా ఉన్న లావాదేవీల విలువ, 2025-26 నాటికి సుమారు రూ.314 లక్షల కోట్లకు చేరుకుంది. ఇది 4 వేల రెట్లకు పైగా పెరుగుదల అని చెప్పింది

### హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్ల డ్రా తేదీలు ఖరారు



**హైదరాబాద్** క్యూర్ పరిధిలో ఎల్ఐజీ ఇందిరమ్మ ఇళ్లకు 40,900 మంది అర్హులను గుర్తించినట్లు రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈ నెల 27 నుంచి నాలుగు రోజుల పాటు లాటరీ ద్వారా ఇళ్లు కేటాయించనున్నట్లు చెప్పారు. ఇళ్లు రాని వారికి రూ.10 వేలు తిరిగి ఇస్తామని మంత్రి తెలిపారు. టవర్ల నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. ఎల్బీనగర్, గోషామహల్, నాంపల్లి, ముషీరాబాద్ నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్ల కోసం సెప్టెంబరు 3 వరకు దరఖాస్తు చేసుకోవాలని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ టవర్ల నిర్మాణం, దరఖాస్తులు, లాటరీ ప్రక్రియపై సచివాలయంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించారు. క్యూర్‌లోని 16 నియోజకవర్గాల్లో రూ.807 కోట్ల 40 లక్షలతో నిర్మించనున్న ఇందిరమ్మ టవర్ల కోసం 60,720 మంది దరఖాస్తు చేశారు. అనర్హులుగా తేలినట్లు మంత్రి తెలిపారు.

## మూసీ ప్రాజెక్ట్ భూసేకరణను

# వేగవంతం చేయండి.




**హైదరాబాద్, ఆగస్టు 25:** మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించుకోవాలన్నారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్లను పిలవాలని ఆదేశించారు.ప్రాజెక్ట్‌లకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వం స్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు. కొత్వాల్ గూడా బర్డ్స్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. (మంగళవారం) బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, ఎవీణూ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, +ఎవీజ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహ రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, ఇతర ఉన్నతాధికారులు

# ఆ వ్యక్తి భారత్ వ్యతిరేకి!

## - రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన అనుమతులపై కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు

**హైదరాబాద్ :**రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడం, ఈ అంశంపై హైద రాబాద్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ప్రభుత్వంపై సీఎం వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు. ఇలాంటి విషయాల్లో రాజకీయ పరమైన వ్యాఖ్యలు చేయడం, రాజకీయాలు ఆపాదించడం సరికాదన్నారు.అర్హతలేని వ్యక్తులను కలవాలనుకున్నారు : అమెరికా పర్యటనపై సీఎం చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డిని కేంద్రం అడ్డుకుందని అనటం సరికాదన్నారు. కేంద్రం అనుమతి రాకుండానే ఆదరాబాదరాగా ముఖ్యమంత్రి పర్యటన పెట్టుకున్నారని, అమెరికా పర్యటనలో అర్హతలేని వ్యక్తులను కలవాలని రేవంత్‌రెడ్డి నిర్ణయించుకున్నారని కిషన్‌రెడ్డి ఆరోపించారు.రేవంత్‌రెడ్డి స్పష్టమైన వివరణ ఇవ్వలేదు : రేవంత్‌రెడ్డి గతంలో అమెరికా, లండన్, ఇతర దేశాల పర్యటనలకు కేంద్రం అనుమతి ఇచ్చిందని కిషన్?రెడ్డి గుర్తుచేశారు. ఈసారి స్పష్టమైన కారణాల వల్లే



విదేశాంగశాఖ అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు. సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తన పర్యటనపై రేవంత్‌రెడ్డి స్పష్టమైన వివరణ ఇవ్వలేదన్నారు.

## దీక్ష విరమించినా ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై

# పోరాటం కొనసాగుతుంది

- 'ఫీజుల బకాయి - బీజేపీ లడాయి' పేరుతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు దీక్ష
- రామచందర్‌రావుతో దీక్ష విరమింపజేసిన బీజేపీ నేత లక్ష్మణ్
- నిన్నటి నుంచి ఈరోజు వరకు దీక్ష

**హైదరాబాద్ :**
ఫీజు రీయింబర్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ 'ఫీజుల బకాయి - బీజేపీ లడాయి' పేరుతో రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చేపట్టిన దీక్ష ముగిసింది. రామచందర్‌రావుకు నిమ్మరసం ఇచ్చి బీజేపీ నేత లక్ష్మణ్ దీక్ష విరమింపజేశారు. నిన్న ఉదయం 11 నుంచి ఈరోజు మధ్యాహ్నం 2 వరకు దీక్షలో పాల్గొన్నారు. దీక్ష విరమణకు వైద్యులు ఆయనను పరీక్షించినప్పుడు బీపీ 90/60కి పడిపోయింది. దీక్ష విరమించినా ఫీజు రీయింబర్‌మెంట్‌పై బీజేపీ పోరాటం కొనసాగుతుందని ఆయన ప్రకటించారు.
బీజేపీ పోరు ఆగదు : దీక్షా శిబిరంలో పాల్గొన్న బీజేపీ నేతలు తెలంగాణ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్ ఇక్కడ విద్యార్థులు, టీచర్లను పట్టించుకోలేదు కానీ విదేశీ విద్యాసంస్థలు తీసుకొస్తా అంటున్నారని ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేసే వరకు బీజేపీ పోరు ఆగదని స్పష్టం చేశారు. దేశ ప్రజలను సీఎం రేవంత్ తప్పుదోవ పట్టిస్తున్నారని లక్ష్మణ్ విమర్శించారు. గతంలో చాలా సీఎంలకు పొలిటికల్ క్లియరెన్స్ ఇవ్వలేదని, మీ యూపీఏ ప్రభుత్వం మీ కాంగ్రెస్ సీఎంలకి ఇవ్వలేదని గుర్తు చేశారు. తెలంగాణ సెంటిమెంట్?తో రెచ్చగొట్టాలని చూస్తే ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్ వచ్చి మరీ యువతను మోసం చేశారని ఆయన ఆరోపించారు. ఇప్పుడు



తెలంగాణకు రాకుండా రాహుల్ గాంధీ తప్పించుకు తిరుగుతున్నారని, 'అమ్మకు అన్నం పెట్టనోడు పిన్నమ్మకు బంగారు గాజులు తొడుగుతా అన్నారట' అని లక్ష్మణ్ ఎద్దేవా చేశారు.

# ప్రభుత్వం తప్పు చేస్తే.. ప్రజలు ఎందుకు శిక్ష అనుభవించాలి?:

**హైదరాబాద్, ఆగస్టు 25 :**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లక్ష్యంగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కుత్బుల్లాపూర్ లో నిర్వహించిన 22ఏ (22ఎ) బాధితుల సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే వివేకానందతో కలిసి ఆయన హాజయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తప్పు చేసింది ప్రభుత్వమైతే, కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ప్రజలు ఎందుకు శిక్ష అను భవించాలని ప్రశ్నించారు. వందలాది కాలనీల అధ్యక్షులు, వేలాది మంది బాధితులు తమ భూ ములను నిషేధిత 22ఏ జాబితాలో పెట్టా రంటూ ఆవేదనతో ఇక్కడికి వచ్చారని హరీశ్ రావు పేర్కొన్నారు. "భూములను 22ఏలో పెట్టడం మీ వంతు.. మళ్లీ వాటిని తొలగిం చుకోవడానికి దరఖాస్తులు పట్టుకుని ఆఫీసుల చుట్టూ తిరగడం ప్రజల వంతా?" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని సూటిగా నిలదీశారు. ప్రభుత్వం చేసిన తప్పును వెంటనే సవరించాల్సిన బాధ్యత మంత్రిపైనే ఉందన్నా రు. లక్షలాది మంది ఆస్తులను రాత్రికి రాత్రి 22ఏ జాబితాలో చేర్చి, ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేశారని



మండిపడ్డారు. 30 శాతం కమీషన్ల దురాశతోనే ఈ భూములన్నింటినీ 22ఏలో పెట్టారంటూ హరీశ్ రావు ఆరోపించారు. మంత్రి అత్యాశ ఏదో ఒకరోజు ఆయన దుఃఖానికి కారణమవుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ కుట్రల వల్ల లక్షలాది మంది జీవితాలు నాశనమవుతున్నాయని. పిల్లల పెళ్లిళ్లు ఆగిపోతున్నాయని, దవాఖాన ఖర్చుల కోసం ఆస్తులను బ్యాంకుల్లో కుదువ పెడదామంటే బ్యాంకులు సైతం తీసుకోవడం ఆందోళన వ్యక్తం చేశారు.

## వన మహోత్సవం లక్ష్యాలను

# నిర్ణీత గడువులో పూర్తి చేయాలి



**హైదరాబాద్, ఆగస్టు 25 :** రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర సచివాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ దివ్య, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా సీఈవోలు, డీఆర్డీవోలు, డీపీవో, అడిషనల్ డీఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. ఉపాధి హామీ పనులు, పంట కుంటల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, నూతన చేయూత పెన్షన్ల మంజూరుపై సమీక్షించారు. ఇప్పటివరకు ఇచ్చిన టార్గెట్‌లో 86శాతం మొక్కలు నాటామని తెలిపారు. 6.18 కోట్ల మొక్కలు నాటి లక్ష్యాన్ని నిర్దేశించుకుని 5.32 కోట్ల మొక్కలను నాటినట్లు వెల్లడించారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలని దిశానిర్దేశం చేశారు. మొక్కలకు రక్షణ కంచెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్లలో ఫెన్సింగ్ పటిష్ఠంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని తెలిపారు

## నషా ముక్త్ సమాజ నిర్మాణంలో

# యువత పాత్ర కీలకం



**నిజామాబాద్, ఆగస్టు 25:** నషా ముక్త్ సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వ్యాఖ్యానించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, విద్యా క్రీడా రంగాల్లో రాణించాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకుంటుందని పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో నషా ముక్త్ భారత్ అభియాన్‌పై విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యేలు సూర్యనారాయణ, రాకేశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, పోలీసు కమిషనర్ సాయి చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**– పేద విద్యార్థులకు అండగా నిలవాలి: ఎంఈఓ రవీందర్ రాజు**




**ఆదాబ్ సైబరాబాద్, కూకట్‌పల్లి:** పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు అండగా నిలవాలని కూకట్‌పల్లి మండల విద్యాధికారి రవీందర్ రాజు కోరారు. యూత్ ఫర్ సేవా, ఓ సాఫ్ట్‌వేర్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో కూకట్‌పల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.బుధవారం ఉదయం పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థులకు బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ రవీందర్ రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు చేయూత అందించడం అభినందనీయమన్నారు.

యూత్ ఫర్ సేవా వంటి సంస్థలు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండి పేద విద్యార్థులకు అండగా నిలవాలని కోరారు. స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను మరింత ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో యూత్ ఫర్ సేవా ప్రతినిధులు, సాఫ్ట్‌వేర్ సంస్థ ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాహుల్‌కు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇవ్వాలి




**ఆదాబ్ సైబరాబాద్, మల్కాజిగిరి:** సింహాద్రినగర్ చంద్రగిరి కాలనీకి చెందిన 21 ఏళ్ల దివ్యాంగుడు రాహుల్‌కు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు చేయాలని తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెరుగు శివకృష్ణ కోరారు.పుట్టుకతోనే అంగవైకల్యంతో వీల్‌చైర్‌కే పరిమితమైన రాహుల్ వైద్యం కోసం తల్లిదండ్రులు రూ.70 లక్షలకు పైగా ఖర్చు చేశారు.కుమారుడి వైద్యం కోసం సొంతింటిని సైతం అమ్ముకున్నామని తల్లిదండ్రులు రాధ, తిరుమలరావు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం రాహుల్ కుటుంబానికి సొంత ఇల్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.మెరుగు శివకృష్ణ ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు లక్ష్మీ ఆనంద్ చొరవతో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.రాహుల్ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కలెక్టర్‌తో మాట్లాడి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రాహుల్ పరిస్థితిని ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిగణించి వెంటనే ఇల్లు మంజూరు చేయాలని శివకృష్ణ కోరారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్, వెంకన్న రామ్‌యాదవ్, చింతల విజయ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం గ్రామపంచాయతీ పరిధిలో ఘన వన మహోత్సవం కార్యక్రమం

**– రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు,జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనలతో మేరకు,మండల అధ్యక్షులు మంకిడి నరసింహ స్వామి సూచనల మేరకు**



**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:** మేడారం గ్రామ పంచాయతీ పరిధిలోని ఖాళీగా ఉన్న ప్రదేశాలలో తెలంగాణ వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటుతున్న మేడారం సర్పంచ్ పీరీల భారతి-వెంకన్న తెలంగాణ వన మహోత్సవం కార్యక్రమం సంద ర్భంగా మొక్కలు నాటుతున్న మేడారం సర్పంచ్ పీరీల భారతి-వెంకన్న

ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మొక్కలు మానవాళికి ఎంతో మేలు చేస్తాయని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆలకుంట వనిత-క్రిష్ణ,పంచాయతీ కార్యదర్శి శరత్,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎంఎస్ఎంఈలకు ప్రభుత్వ ప్రోత్సాహం








**ఆదాబ్ సైబరాబాద్, మల్కాజిగిరి:** నేరేడ్‌మెట్‌లో ర్యాంప్ పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సులో ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, రాయితీలు, రుణ సదుపా యాలపై పారిశ్రామికవేత్తలు, యువతకు అవగాహన కల్పించారు. యువత స్వయం ఉపాధి, పరిశ్రమలు, వ్యాపార రంగాల్లో ముందుకు సాగేందుకు అవసరమైన సహకారం, మార్గదర్శకత్వం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల సంస్థ సంచాలకులు సూర్య ప్రకాష్ గౌడ్, జిల్లా పరిశ్రమల శాఖ సహాయ సంచాలకులు జయంతి, సహాయ అధ్యాపకులు తేజేశ్వర్ రావు, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి

**-డిక్లరేషన్ ప్రకటించిన చేవెళ్ల కెవిఆర్ మైదానం నుంచే ప్రభుత్వానికి డిమాండ్**

**-ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు**



ఎస్సీ, ఎస్టీ వర్గాల సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక సాధికారత కోసం ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, ఎన్నికల సమయంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించిన చేవెళ్ల కె.వి.ఆర్ మైదానం నుంచే డిమాండ్ చేస్తున్న ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఇచ్చిన హామీలను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, ప్రతి హామీని స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో అమలు చేయాలని ఆయన అన్నారు. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం ప్రకటించిన హామీలను కాలపరిమితితో అమలు చేసి, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా అంబేద్కర్ అభయహస్తం హామీని అమలు చేసి, అర్హులైన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఆర్థిక, సామాజిక భద్రత కల్పించాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇంటి స్థలం లేని నిరుపేద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఇంటి స్థలం కల్పించడంతో పాటు, ఇల్లు నిర్మించుకునేందుకు అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేసే విధంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన మూడు కార్పొరేషన్లను బలోపేతం చేసి, వాటి ద్వారా యువత, మహిళలు, నిరుద్యోగులు, చిన్న వ్యాపారులకు రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు, శిక్షణ మరియు ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కార్పొరేషన్ల ద్వారా అందించే పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గిరిజన గూడాలు, తండాల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి రోడ్లు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం, డ్రైనేజీ, రవాణా వంటి మౌలిక సదుపాయాలను పూర్తిస్థాయిలో కల్పించాలని డిమాండ్ చేశారు. గిరిజన గూడాలు, తండాలను అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రత్యేక ప్రాధాన్యతతో ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉన్నత విద్య, వృత్తి విద్య, పోటీ పరీక్షలకు అవసరమైన అవకాశాలు కల్పించాలని, యువతకు ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాలు పెంచాలని కోరారు. విద్య, ఉపాధి రంగాల్లో ఎస్సీ, ఎస్టీ యువతకు మరిన్ని అవకాశాలు కల్పించి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీల భూముల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, భూ ఆక్రమణలను అరికట్టి, భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి వారి హక్కులు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. చేవెళ్ల మైదానంలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించిన నాటి ఆశయాలను ప్రభుత్వం గౌరవించి, అందులోని హామీలను కాలపరిమితితో అమలు చేయాలని ప్రజా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు డిమాండ్ చేశారు. హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ప్రజా సంక్షేమ సంఘం ప్రజల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను సంపూర్ణంగా అమలు చేసి ఆయా వర్గాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో... సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,సామాజిక వేత్త సామ జైపాల్ రెడ్డి,ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, కార్యదర్శి చొక్కంపేట చంద్రశేఖర్, నాయకులు షాబాద్ ప్రవీణ్, యువ నాయకులు శేఖర్, మహేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బేగరి మహేష్, ప్రజా సంఘాల నాయకులు దేశమళ్ళ కృష్ణ, మహేష్, ఆలూరు రాజు, తలారి శ్రీనివాస్, బురాన్ నరేష్, తాళ్లపల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత భారత్ కోసం సమష్టి కృషి అవసరం

**– మాదకద్రవ్యాల నియంత్రణలో సమాజ భాగస్వామ్యం కీలకం**

**– మహేశ్వరంలో 'నషా ముక్త్ భారత్ అభియాన్'పై పిఐబి 'వార్త' మీడియా వర్క్‌షాప్**

**– తెలంగాణలో ఈగల్ ఫోర్స్ ఇప్పటివరకు సుమారు 8 వేల కిలోల గంజాయి స్వాధీనం**




**ఆదాబ్ సైబరాబాద్, మహేశ్వరం :** మాదకద్రవ్యాల వినియోగాన్ని కేవలం పోలీసుల ఎన్‌ఫోర్స్‌మెంట్‌తోనే అరికట్టడం సాధ్యం కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని మహేశ్వరం జోన్ డీసీపీ కె. నారాయణరెడ్డి అన్నారు. మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేందుకు కుటుంబాలు, విద్యాసంస్థలు, సమాజం కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరంలో 'నషా ముక్త్ భారత్ అభియాన్' (డ్రగ్ ఫ్రీ ఇండియా క్యాంపెయిన్)పై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పిఐబి) హైదరాబాద్ ఆధ్వర్యంలో 'వార్త' మీడియా వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మహేశ్వరం జోన్ డీసీపీ కె. నారాయణరెడ్డి, ఈగల్ ఫోర్స్ ఎస్పీ రావుల గిరిధర్, పిఐబి హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్, మహేశ్వరం ఎంపిడిఓ ఎన్. శారదమ్మ ప్రారంభించారు.ఈ సందర్భంగా డీసీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ఏసైడి, ఆక్టోపస్, సిఐఎస్ఎల్, ఈగల్ ఫోర్స్‌తో పాటు స్థానిక పోలీసులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. డ్రగ్స్ నియంత్రణలో ముందస్తు నివారణ అత్యంత ముఖ్యమని, తల్లిదండ్రులు, విద్యార్థులు, స్నేహితులు అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద విషయాలను సకాలంలో పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచడం కేవలం శాంతిభద్రతల అంశం మాత్రమే కాదని, వారి ఆరోగ్యం, నైపుణ్యాలు, ఉత్పాదకతను కాపాడేందుకు కూడా ఇది కీలకమని అన్నారు. 'నషా ముక్త్ భారత్ అభియాన్' దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమంగా మారుతోందని పేర్కొంటూ, ఇలాంటి కార్యక్ర మాలను మరింత విస్తృతంగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.మాదకద్రవ్యాలపై ప్రజల్లో అవగాహన పెంచడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని డీసీపీ తెలిపారు. డ్రగ్స్ కేసులకు సంబంధించిన వార్తలను వాస్తవాలను నిర్ధారించుకున్న తర్వాతే ప్రచురించాలని, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను ప్రజలకు వివరించడంతో పాటు కౌన్సెలింగ్, పునరావాస సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు.

**– 8 వేల కిలోల గంజాయి స్వాధీనం**

ఈగల్ ఫోర్స్ ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల సమస్య వ్యక్తి లేదా కుటుంబానికి మాత్రమే పరిమితమైనది కాదని, ఇది తీవ్రమైన సామాజిక, శాంతిభద్రతలు, జాతీయ భద్రతకు సంబంధించిన సవాలుగా మారిందన్నారు. దీనిని ఎదుర్కొనేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.తెలంగాణలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు ఈగల్ ఫోర్స్ సుమారు 8 వేల కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి సుమారు 22 రకాల శిక్షణా కార్యక్రమాల ద్వారా 30 వేల మందికి పైగా పోలీసు సిబ్బంది, ఇతర శాఖల అధికారులకు శిక్షణ అందించినట్లు తెలిపారు.

డ్రగ్స్ కేసులపై మీడియా బాధ్యతాయుతంగా, సున్నితంగా వ్యవహరించాలని గిరిధర్ సూచించారు. వార్తల ద్వారా అవగాహన పెంచడంతో పాటు డ్రగ్స్ వినియోగదారులపై ఉన్న సామాజిక ముద్రను తగ్గించి, వారిని పునరావాసం వైపు ప్రోత్సహించేలా కథనాలు ఉండాలని అన్నారు. ముఖ్యంగా మైనర్ల గుర్తింపును గోప్యంగా ఉంచడంతో పాటు డ్రగ్స్ వినియోగదారుల వ్యక్తిగత వివరాలను అనవసరంగా బహిర్గతం చేయవద్దని మీడియా ప్రతినిధులను కోరారు.

**– బాధ్యతాయుత జర్నలిజంతో డ్రగ్స్‌పై పోరాటం**

పిఐబి హైదరాబాద్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మానస్ కృష్ణకాంత్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల దుర్వినియోగం తీవ్రమైన సామాజిక, శాంతిభద్రతలు, జాతీయ భద్రతా సవాలుగా పరిణమించిందన్నారు. 'వార్త' వర్క్‌షాప్ ద్వారా జర్నలిస్టులకు డ్రగ్స్ సంబంధిత అంశాలపై ఖచ్చితమైన సమాచారం, బాధ్యతాయుతమైన రిపోర్టింగ్ విధానాలపై అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు.అనంతరం మీడియా ప్రతినిధులు వక్తలతో చర్చించి డ్రగ్స్ నియంత్రణకు సంబంధించిన ఆపరేషనల్ అంశాలు, పునరావాస సేవల అందుబాటు, డ్రగ్స్ కేసుల రిపోర్టింగ్‌పై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

పిఐబి హైదరాబాద్ మీడియా అండ్ కమ్యూనికేషన్ అధికారి వర్గంటి గాయత్రి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. మహేశ్వరం, రంగారెడ్డి జిల్లాలోని పరిసర ప్రాంతాలకు చెందిన సుమారు 60 మంది మీడియా ప్రతినిధులు, స్థానిక భాగస్వాములు వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్.. నలుగురు నిందితుల అరెస్ట్

**జీడిమెట్ల పోలీసులు, సైబరాబాద్ ప్రత్యేక బృందాల ఆపరేషన్**

**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్:** రాత్రివేళల్లో మూసివున్న దుకాణాలను లక్ష్యంగా చేసుకుని వరుస చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను జీడిమెట్ల పోలీసులు, సైబరాబాద్ కమిషనరేట్ ప్రత్యేక బృందాలు అరెస్ట్ చేశాయి. ముఠాకు చెందిన నలుగురు నిందితులను రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు. వీరి అరెస్ట్‌తో కుత్బుల్లాపూర్ జోన్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో నమోదైన మొత్తం 13 చోరీ కేసులను పోలీసులు ఛేదించారు. ఈ వివరాలను కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి వెల్లడించారు. డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. ఆగస్టు 5/6వ తేదీ అర్ధరాత్రి చింతల్ మెయిన్ రోడ్, గణేష్‌నగర్‌లోని అయినాథ్ గ్లాస్ అండ్ ప్లైవుడ్ దుకాణంలో చోరీ జరిగింది. మూసివున్న దుకాణం షట్టర్‌ను పైకి లేపిన దుండగులు కౌంటర్‌లో ఉన్న రూ.80 వేల నగదును అపహరించారు. దీనిపై జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక, ఎలక్ట్రానిక్ ఆధారాలను విశ్లేషించిన పోలీసులు నిందితుల కదలికలను గుర్తించారు. చోరీ అనంతరం నిందితులు రాజస్థాన్, గుజరాత్ వైపు పారిపోయినట్లు నిర్ధారించుకుని ప్రత్యేక బృందాలను ఆయా రాష్ట్రాలకు పంపించారు. ఈ క్రమంలో రాజస్థాన్‌లోని బేవార్ జిల్లాలో హరి సింగ్ (30), చందన్ సింగ్ (28), గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో లుంబ్ సింగ్ (29), మనోహర్ సింగ్ (20)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సంబంధిత కోర్టుల నుంచి ట్రాన్సిట్ వారెంట్లు పొందిన అనంతరం నిందితులను హైదరాబాద్‌కు తీసుకొచ్చి



దర్యాప్తు కొనసాగించారు.

### మూసివున్న దుకాణాలే టార్గెట్

నిందితులు ఒకరికొకరు పరిచయం ఏర్పరచుకుని ముఠాగా మారి రాత్రివేళల్లో మూసివున్న వాణిజ్య సంస్థలను టార్గెట్ చేసేవారని పోలీసులు తెలిపారు. ముందుగా దుకాణాలను రెక్కీ నిర్వహించి, రాత్రి సమయంలో మూసివుండే షాపులను గుర్తించేవారు. అనంతరం షట్టర్లను పైకి లేపడం లేదా పగులగొట్టి లోపలికి ప్రవేశించి చోరీలకు పాల్పడేవారు. ముఠాలో కొందరు దుకాణంలోకి వెళ్లి నగదు, వస్తువులు అపహరిస్తుండగా.. మరికొందరు బయట కాపలా ఉండేవారు. గండి మైసమ్మ, చింతల్, జీడిమెట్ల, నిజాంపేట్, దూలపల్లి, ప్రగతినగర్ తదితర ప్రాంతాల్లోని క్యాష్ కౌంటర్లు, ఎలక్ట్రికల్, హార్డ్‌వేర్, ప్లైవుడ్, కిరాణా, వస్త్ర దుకాణాలను నిందితులు లక్ష్యంగా చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. దొంగిలించిన నగదు, వస్తువులను విక్రయించడం ద్వారా వచ్చిన డబ్బును ముఠా సభ్యులు పంచుకునేవారని తెలిపారు.

### 13 కేసుల్లో ప్రమేయం

దర్యాప్తు, విచారణలో నిందితులు మొత్తం 13 చోరీ కేసుల్లో ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 3, దుండిగల్‌లో 2, జీడిమెట్లలో 2, పేట్‌బషీరాబాద్‌లో 3, మియాపూర్‌లో 1, కేపీహెచ్‌బీలో 1, మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1 చోరీ కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసుల దర్యాప్తులో కూకట్‌పల్లి సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ జగదీష్, దుండిగల్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ జి. రమేష్ నాయుడు, వారి బృందాలు కీలకంగా పనిచేశాయి. అంతర్రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించి నిందితులను అరెస్ట్ చేయడంలో కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని డీసీపీ ఎన్. కోటి రెడ్డి అభినందించారు.

### దుకాణదారులకు పోలీసుల సూచనలు

రాత్రివేళల్లో దుకాణాలు, వాణిజ్య సంస్థల భద్రతపై యజమానులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సైబరాబాద్ పోలీసులు సూచించారు. దుకాణాల వద్ద స్పష్టంగా రికార్డు అయ్యేలా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, అవి నిరంతరం పనిచేస్తున్నాయో తనిఖీ చేసుకోవాలని తెలిపారు. షట్టర్లు, తాళాలు, ఇతర భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేసుకోవడంతో పాటు దుకాణాల చుట్టూ తగినంత లైటింగ్ ఉండేలా చూసుకోవాలని సూచించారు.

రాత్రివేళల్లో దుకాణాల్లో పెద్ద మొత్తంలో నగదు ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మూసివున్న షాపుల వద్ద అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డీసీపీ కోటి రెడ్డి సూచించారు.

# సైబర్ టెర్రరిజం కేసు రామగుండంలో 'ఉగ్ర' లింకుల కలకలం

**పెద్దపల్లి జిల్లా :**రామగుండం పట్టణానికి చెందిన ఓ యువకుడి ఇంట్లో ఎన్ఐఏ సోదాలు చేపట్టి ంది. గుజరాత్‌కు చెందిన ఎన్ఐఏ బృంద ం రామగుండం అయోధ్యనగర్‌లో ఉండే డెంట ల్ డాక్టర్ ఆయుబ్‌ఖాన్ కుమారుడు ముజామి ల్‌ను తెల్లవారుజామున విచారణ చేసింది. ఉ గ్రవాద సంస్థకు చెందిన పలు టెలిగ్రామ్ గ్రూప్‌లలో ముజామిల్ మెంబర్?గా ఉండటం తో వివిధ కోణాల్లో ప్రశ్నించి, వివరాలు సేకరించినట్లు సమాచారం.అయితే ఏఐ కోర్సు నేర్చుకోవడం కోసం ఆయా గ్రూపుల్లో చేరానని, ఏడాదిన్నర క్రితమే వాటి నుంచి బయటకు వచ్చినట్లు ముజామిల్ చెప్పినట్లు తెలిసింది. సెప్టెంబర్ 15న అహ్మదాబాద్‌లోని ఎన్ఐఏ ఆఫీస్‌లో విచారణకు హాజరుకావాలని ముజామి ల్‌కు ఎన్ఐఏ అధికారులు నోటీసులు ఇచ్చారు. ముజామిల్ ల్యాప్‌టాప్‌ను రామగుండం పోలీసులకు అప్పగించి సాంకేతిక అంశాలపై వివరాలు సేకరించారు. ఈ విషయంలో ఎన్ఐఏ అధికారులు, స్థానిక పోలీసులు అధికా రికంగా ఎలాంటి వివరాలను వెల్లడిం చలేదు.స్థానికంగా కలకలం : రామగుండంలో జాతీయ దర్యాప్తు సంస్థ అధికారులు తనిఖీలు చేయడం కలకలం రేపింది. అయితే గతంలోనూ ఇలాంటి తనిఖీలు చేయగా, టెర్రరిస్టుల లింకులు బయటపడటంతో స్థానిక వాసులు మరోసారి తీవ్రంగా చర్చించుకుం టున్నారు.పలు ఉదంతాలివీ : అహ్మదాబాద్‌లో నమోదైన సైబర్ టెర్రరిజం కేసుకు సంబంధించి దేశవ్యాప్తంగా 5 చోట్ల ఎన్?ఐఏ సోదాల్లో భాగంగా ఈ తనిఖీలు జరిగినట్లు సమాచారం.




టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) కోర్సుల పేరుతో విదేశీ హ్యాండర్లు యువతను ఆకర్షించి, వారి ద్వారా సైబర్, దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో ఎన్ఐఏ సోదాలు జరిపింది. సుమారు 20 ఏళ్ల క్రితం రామగుండంలో ఓ యువకుడిని ఉగ్ర లింకులతో అదుపులోకి తీసుకున్న విషయం ఈ సమయంలో స్థానికులు గుర్తు చేసుకుంటున్నారు.కరీంనగర్ జిల్లా కేంద్రంపై ఎన్ఐఏ గత కొన్నేళ్లుగా పటిష్ఠమైన నిఘా ఉంచింది. 2023 ఆగస్టులో హుస్సేనిపు రా కాలనీలోని ఓ యువకుడి ఇంట్లో తెల్లవాం ుజామున 4 గంటలకే తనిఖీలు నిర్వహించారు. నిషేధిత పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పీఎఫ్ఐ)తో ఇతనికి ఉన్న లింకులపై అధికారు లు ఆధారాలను సేకరించారు. నిందితుడు విదేశాల్లో ఉంటున్నప్పటికీ ఇంట్లో లభించిన డిజిటల్ పరికరాలు, కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లను ఎన్?ఐఏ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. యువకులకు ఉన్న సంబంధాలపై ఆరా : జగిత్యాల పట్టణంలో 2023 సెప్టెంబరులో జరిగిన సోదాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. నిజామాబాద్‌కు చెందిన పీఎఫ్ఐ సానుభూతిపరుడితో జగిత్యాల యువకులకు ఉన్న సంబంధాలపై ఎన్ఐఏ విస్తృతంగా ఆపరేషన్ చేపట్టింది. టీఆర్?నగర్, టవర్ సర్కిల్‌లోని పలు మెడికల్ దుకాణాలతో పాటు సుమారు 7 ప్రాంతాల్లో ఒకేసారి సోదా లు జరిగాయి. ఇదే రోజు కరీంనగర్‌లో ఆశ్ర యం పొందుతున్న జగిత్యాల వాసిని అధికా రులు అదుపులోకి కూడా తీసుకున్నారు.

# సీజనల్ పరిస్థితులు, నీట్ పీజీ పరీక్ష ఏర్పాట్లపై కలెక్టర్లతో సీఎస్ సమీక్ష



**హైదరాబాద్, ఆగస్టు 25:** రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవా రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సీజనల్ పరిస్థితులు, ప్రజలకు అవసరమైన సేవలు, నీట్ పీజీ ప్రవేశ పరీక్ష ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్లతో ఆయన సమీక్షించారు. ఆయా అంశాలపై చేపడుతున్న చర్యలను కలెక్ట ర్లను ఆయన అడిగి తెలుసుకు న్నారు.సీజనల్ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని వారికి సీఎస్ సూచించారు. వర్షాలు, వరదలు నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంట నే స్పందించేలా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉ ండాలని ఆదేశించారు.ఇక నీట్ పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహణకు సంబంధించి జిల్లాల్లో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సీఎస్ ప్రత్యేకంగా సమీక్షించారు. పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక వసతులు, భద్రత, విద్యుత్, తాగునీరు, పారిశు ద్ధ్యం, రవాణా తదితరత అంశాలపై అధికారు లతో చేయాలని సూచించారు. ఈ ప్రవేశపరీక్షను ప్రశాంతంగా నిర్వహించేందుకు ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్లను సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు.

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



**ఆదాబ్ సైబరాబాద్, కుషాయిగూడ:** చర్లపల్లి, కుషాయిగూడ డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బొంతు శ్రీదేవి యాదవ్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తాను కోరారు. రోడ్లు, డ్రైనేజీ, వాటర్ వర్క్స్, స్ట్రీట్ లైట్స్‌తో పాటు శం కుస్థాపన చేసిన పనులను వెంటనే ప్రారం భించాలని విజ్ఞప్తి చేశారు. జెడ్సీ సానుకూలంగా స్పందించి త్వరలోనే పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభు గౌడ్, దామోదర చారి తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డితో దేశ భద్రతకు ముప్పు

**హైదరాబాద్, ఆగస్టు 25:**ఎంపీ అర్వింద్ సంచలన వ్యాఖ్యలుదేశ వ్యతిరేక శక్తులతో రేవంత్ రెడ్డి చేతులు కలుపుతున్నారన్న అర్వింద్‌దేశంపై విషం చిమ్మే వారితో మాట్లాడి రాజకీయ లబ్ధి పొందేందుకు యత్నిస్తు న్నారని వ్యాఖ్యకేసీఆర్ కంటే రేవంత్ రెడ్డి ప్రమాదకరమైన వ్యక్తి అని వ్యాఖ్యఇకపై రేవంత్ ప్రతి కదలిక జాతీయ భద్రతా సంస్థల పరిశీలనలో ఉంటుందని వెల్లడిఅమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించడంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ తీవ్రంగా తప్పుబట్టారు. రేవంత్ రెడ్డి వ్యవహారశైలి రాష్ట్ర శాంతిభద్రతలకే కాకుండా దేశ భద్రతకు కూడా ముప్పుగా మారుతోందని ఆరోపించారు.విదేశీ పర్యటనల్లో రేవంత్ రెడ్డి దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతున్నారని అర్వింద్ విమర్శిం చారు. విదేశాల్లో దేశంపై విషం చిమ్మే వారితో మాట్లాడటం ద్వారా రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపి ంచారు. కేసీఆర్ కంటే రేవంత్ రెడ్డి ప్రమాదకరమైన వ్యక్తి అని తాను గతంలోనే చెప్పానని, ఇకపై ఆయన ప్రతి కదలిక జాతీయ





భద్రతా సంస్థల పరిశీలనలో ఉంటుం దని వ్యాఖ్యానించారు. మరోవైపు రాష్ట్ర ంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి లపై కూడా అర్వింద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బకాయిలు చెల్లించకపో వడంతో విద్యా సంస్థలు మూతపడే పరిస్థితి ఏర్పడిం దని ఆరోపించారు. బకాయిలను క్లియర్ చేస్తామని రాహుల్ గాంధీతో హామీ ఇప్పించినా ఆ హామీ అమలు కాలేదని విమర్శించారు. రాష్ట్రంలోని విద్యాసంస్థలను పట్టించుకో కుండా విదేశాల నుంచి కొత్త విద్యాసం స్థలను తీసుకొస్తామని చెప్పడం ఏంటని అర్వింద్ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకాదని తెలంగాణ ప్రజలు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చారని అన్నారు.

# మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ కేసు.

**హైదరాబాద్, ఆగస్టు 25:**మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ కేసులో కీలక పరిణా మం చోటుచేసుకుంది. ఈ కేసులో విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలతో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ సీఐ ముత్తు యాదవ్‌పై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. ఈ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు చేయడంలో అలసత్వం వహించడంతో పాటు.. కేసు నమోదైన తర్వాత నిందితుడిని అదుపులోకి తీసుకునే విషయంలోనూ నిర్లక్ష్యంగా వహించా రనే ఆరోపణలపై పోలీస్ ఉన్నతాధికారులు ఈ చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది.అయితే సీఐ ముత్తు యాదవ్ కేవలం 3 వారాల క్రితమే జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరిం చారు. ఈ నేపథ్యంలోనే బాధ్యతలు చేపట్టిన కొన్ని రోజులకే ఇలా సస్పెన్షన్‌కు గురికావడం పోలీసు వర్గాల్లో తీవ్ర చర్చనీయా ంశంగా మారింది. ఈ కేసులో పోలీసుల దర్యాప్తు తీరుపై ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది.జూబ్లీహిల్స్‌లోని సుమంత్ ఆఫీసుకు గత నెల 30వ తేదీన చెంగిచెర్లకు



చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గొంగిడి హరికృష్ణను డబ్బు వ్యవహారంపై మాట్లాడేందుకు పిలిపించినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడ సుమంత్‌తో పాటు అతని అనుచరులు ప్రశాంత్, అరుణ్ కుమార్‌రెడ్డి, కార్తీక్, మహేందర్‌రెడ్డి, రాము సహా పలువురు వ్యక్తులు హరికృష్ణపై ఇనుప రాడ్‌తో దాడి చేసినట్లు ఫిర్యాదు నమోదైంది.ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన హరికృష్ణ.. చెంగిచెర్ల పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశారు. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. ఆ తర్వాత ఆ కేసును జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. అయితే ఈ వ్యవహారం బయటకు రావడంతో సుమంత్ తన ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి పరారైనట్లు పోలీసు లు చెబు తున్నారు. ప్రస్తుతం ఆయన కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.పోలీస్ స్టేషన్లకి జేసీ స్టేషన్ అని పేరు పెట్టండి: కేతిరెడ్డి పెద్దారెడ్డి మంత్‌ను పట్టుకునేందుకు జూబ్లీహిల్స్ పోలీసు లు ఇప్పటికే మూడు ప్రత్యేక బృందాలను ఏర్పా టు చేశారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు కూడా మరో బృందంతో గాలింపు చేపట్టినట్లు తెలు స్తోంది. ఇప్పటికే ఈ కేసులో నలుగురిని అరెస్ట్ చేశారు. సుమంత్ డ్రైవర్ నవీన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. ఇదిలా ఉండగా.. సుమంత్ కేసులో ఎఫ్ఐఆర్ నమోదు, నిందితుడి అరెస్టు విషయంలో జూబ్లీహిల్స్ సీఐ ముత్తు యాదవ్ వ్యవహరించిన తీరుపై ఉన్నతాధికారులు సమీక్షించిన తర్వాత సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నారని పోలీస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# మైనారిటీ వర్గాల కోసం తాజుద్దీన్ చేసిన సేవలు మరువలేనివి



**హైదరాబాద్, ఆగస్టు 25:**బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ విభాగం మాజీ అధ్యక్షుడు తాజుద్దీన్ అకాల మరణం పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం ఖమ్మం నగరంలో తాజుద్దీన్ పార్థివదేహాన్ని పువ్వాడ అజయ్ కుమార్ సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా తాజుద్దీన్‌తో తనకున్న అనుబంధాన్ని, పార్టీకి, మైనా రిటీ వర్గాల కోసం ఆయన అందించిన సేవలను పువ్వాడ అజయ్ కుమార్ గుర్తు చేసుకున్నారు. తాజుద్దీన్ మృతి పార్టీకి, మైనారిటీ వర్గాలకు తీరని లోటని, ఆయన లేని లోటును ఎవరూ పూడ్చలేరని అన్నారు. తాజుద్దీన్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషా దాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని అజయ్ కుమార్ ఆకాంక్షించారు.

# నషా ముక్త్ సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకం

**నిజామాబాద్, ఆగస్టు 25 :**
నషా ముక్త్ సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకమని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వ్యాఖ్యానించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉ ండి, విద్యా క్రీడా రంగాల్లో రాణించాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రజా ఉద్య మంగా రూపుదిద్దుకుంటుందని పేర్కొ న్నారు. నిజామాబాద్ జిల్లాలో (మంగళవారం) నషా ముక్త్ భారత్ అభియాన్‌పై విద్యార్థుల తో ముఖాముఖి నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, ఎంపీ అర్వింద్, ఎమ్మెల్యేలు సూర్యనారాయణ, రాకేశ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, పోలీసు కమిషనర్ సాయి చైతన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నషా ముక్త్ భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా పిలుపునిచ్చారు.



# ప్రతి మొక్కను సంరక్షించాలి.

**హైదరాబాద్, ఆగస్టు 25 :** రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క (౪వశ్రీఖఅస్త్రుఖు వీఱఅఱర్‌వతీ ౹ావవ్‌ష్ట్రుఎఝ) సంబంధిత అధికారులను ఆదేశించారు. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈరోజు (మంగళవారం) రాష్ట్ర సచివాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ దివ్య, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా సీఈవోలు, డీఆర్డీవోలు, డీపీవో, అడిషనల్ డీఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. ఉపాధి హామీ పనులు, పంట కుంటల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, నూతన చేయూత పెన్షన్ల మంజూరుపై సమీక్షించారు. ఇప్పటివరకు ఇచ్చిన టార్గెట్‌లో 86శాతం మొక్కలు నాటామని తెలిపారు. 6.18 కోట్ల మొక్కలు నాటి లక్ష్యాన్ని నిర్దేశించుకుని 5.32 కోట్ల మొక్కలను నాటినట్లు వెల్లడించారు.మొక్కలు నాటిన విధంగానే.. నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ప్రతి మొక్కను సంరక్షిస్తూ వందశాతం మనుగడ సాధించాలని చెప్పారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని



సూచించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలని దిశానిర్దేశం చేశారు. మొక్కలకు రక్షణ కంచెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్లలో ఫెన్సింగ్ పటిష్ఠంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని తెలిపారు.పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి పని అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కూలీలకు వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే ఉపాధి కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో తగినంత పనుల షెల్ఫ్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. చీవీమీ హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని మార్గనిర్దేశం చేశారు. కూలీల సమీకరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించాలని నిర్దేశించారు. మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.ఉపాధితో పాటు నీటి సంరక్షణకు శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని మంత్రి సీతక్క సూచించారు. తక్కువ పనితీరు ఉన్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశించి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఉపాధి పనులతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఆదివాసి గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్ డ్యాముల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్దేశించారు. ఫార్మ్ పాండ్లు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా ప్రారంభించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరగాలని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న

# ఫేక్ డాక్టర్స్ అరెస్ట్..!




## మెడికల్ షాప్ నడుపుతూ ట్రీట్మెంట్








- 11 మంది నకిలీ వైద్యులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- పేషెంట్లపై లోకల్ అనస్థీషియా వాడుతున్నట్టు నిర్ధారణ
- రోగులకు శాస్త్రచికిత్స కుట్లు వేస్తున్న వైనం
- 20 ఏళ్ల పాటు నర్సుగా డ్యూటీ ప్రస్తుతం డాక్టర్ అవతారం ఎత్తిన భారతి అనే మహిళ
- లాబ్ టెక్నీషియన్ సైతం వైద్యం చేస్తున్నట్టు గుర్తించిన టాస్క్ ఫోర్స్
- విలువైన వైద్య పరికరాలు స్వాధీనం
- సిరంజీలు సలైన్లు సర్జికల్ సూదులు టాబ్లెట్స్ ఇతర సామగ్రి జప్తు

ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ : ఎలాంటి వైద్య అర్హతలు లేకుండానే వైద్యులుగా చలామణి అవుతూ అమాయక ప్రజలకు చికిత్స అందిస్తున్న వారిపై హైదరాబాద్ కమిషనర్ టాస్క్‌ఫోర్స్ కఠిన చర్యలు చేపట్టింది. జూబ్లీహిల్స్ జోన్ టాస్క్‌ఫోర్స్ బృందం ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బందితో కలిసి ఆగస్టు 24న మధురానగర్, జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, బోరబండ ప్రాంతాల్లో దాడులు నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకుంది. అర్హత కలిగిన వైద్యులు కాకపోయినా రోగులకు సెలైన్, గ్లూకోజ్, ఇంజెక్షన్లు ఇవ్వడంతో పాటు కొన్ని చోట్ల గాయాలకు సర్జికల్ కుట్లు వేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రహమత్‌నగర్ ఎక్స్ రోడ్ సమీపంలోని శ్రీ ఆక్వా ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌పై టాస్క్‌ఫోర్స్, మధురానగర్ పోలీసులు దాడి చేసి డి. రామశేఖర్‌రెడ్డి (43), రాగం సుధాకర్ (38)లను అదుపులోకి తీసుకున్నారు. రామశేఖర్‌రెడ్డి 2015 నుంచి ఆక్వా ఫార్మసీ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎలాంటి వైద్య అర్హత లేకుండానే మందులు పంపిణీ చేస్తున్నట్లు ఆరోపించారు. సుమారు ఏడాది క్రితం అనస్థీషియా టెక్నీషియన్‌గా పనిచేసిన రాగం సుధాకర్‌ను తీసుకుని ఫార్మసీ పక్కనే ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

రాగం సుధాకర్ వైద్యుడిగా చలామణి అవుతూ ఒక్కో రోగి నుంచి రూ.200 కన్సల్టేషన్ ఫీజు తీసుకుని రోజుకు సుమారు 40--50 మంది రోగులకు చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పక్కనే ఉన్న ఫార్మసీలో లభించే మందులను రోగులకు సూచించడంతో పాటు సెలైన్, గ్లూకోజ్, ఇంజెక్షన్లు ఇవ్వడం, సర్జికల్ కుట్లు వేయడం వంటి చికిత్సలు చేస్తున్నట్లు గుర్తించారు. వారి వద్ద నుంచి నాలుగు బటర్‌ఫ్లై నీడిల్స్, సర్జికల్ నీడిల్స్, ఆరు ఉపయోగించని ఇంజెక్షన్లు, 37 ఉపయోగించిన సిరంజీలు, 30 మి.లీ. లోకల్ అనస్థీషియా, 19 ఉపయోగించిన ఇంజెక్షన్ బాటిళ్లు, 12 సర్జికల్ కత్తెరలు, రెండు గడువు ముగిసిన ట్రామాడోల్ ఇంజెక్షన్లు, 30 పెద్ద సెలైన్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.10 వేలుగా పోలీసులు తెలిపారు.

అదే మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రహమత్‌నగర్‌లో రిజిస్ట్రేషన్ లేకుండా నిర్వహిస్తున్న మరో ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌పై కూడా పోలీసులు దాడి చేసి మిరుదొడ్డి భారతి (44)ను అదుపులోకి తీసుకున్నారు. ఆమె రెండు సంవత్సరాల మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ కోర్సు, అప్రెంటిస్‌షిప్ పూర్తి చేసి గతంలో సుమారు 20 ఏళ్లపాటు నర్సుగా పనిచేసినట్లు పోలీసులు తెలిపారు. సుమారు నాలుగేళ్ల క్రితం హైదరాబాద్‌కు వచ్చి ఎలాంటి చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్, లైసెన్స్ లేకుండా క్లినిక్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

భారతి ఒక్కో రోగి నుంచి రూ.50 నుంచి రూ.100 వరకు కన్సల్టేషన్ ఫీజు తీసుకుని రోజుకు 10--15 మంది వరకు రోగులను చూస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పిల్లలకు కూడా వైద్యం చేయడంతో పాటు సెలైన్, ఇంజెక్షన్లు, సర్జికల్ కుట్లు వేస్తున్నట్లు గుర్తించారు. ఆమె వద్ద నుంచి పారాసిటమాల్ పీడియాట్రిక్, అంబ్రోహిస్ట్, అకాసిట్రాల్, బెండెక్స్, మాంటీమో కిడ్స్ టానిక్, ప్రెగ్నెన్సీ కిట్లు, వోల్‌క్యాప్స్ కాలమైన్, ఏంజెడ్ టానిక్, వోల్‌క్యాప్స్, బెక్సోఫ్లెక్స్, వోమిఫోర్డ్, మోక్సాట్రిస్ డీడీఎస్, పారాసిటమాల్ 650, కేటోకేష్, జెమ్‌ఫుల్, ఎరిచ్ 400, ఫిక్స్‌మీ 200, రాన్‌మాక్స్ సీవీ 625, చైమోవోక్, ఎల్‌టీజెడ్ 5, జెమ్‌ఫుల్ 6కే, ఎంసీ ప్లస్, సెటిరిజిన్, అజ్‌అజ్‌థ్రిస్ 500, టెర్బాట్రిస్ 250, క్లోబెనేట్ క్రీమ్, క్యాండీవిన్ 200, కఫ్-క్యూ, మెగాసైక్లో, ఫ్లూజెక్ 150 తదితర మందులను స్వాధీనం చేసుకున్నారు.

అలాగే అమిజెట్ 500 ఇంజెక్షన్లు 24, రాంటిడిన్ ఇంజెక్షన్లు 24, డైక్లోఫెనాక్ ఇంజెక్షన్లు 35, స్టెరైల్ ఇంజెక్షన్లు 84, సెలైన్ ఇన్ఫ్యూషన్ సెట్లు 20, చిన్న సైజు ఎన్ఎస్ సెలైన్ బాటిళ్లు ఆరు, నీడిల్స్ ఏడు, డిస్పో-వాన్ సిరంజీలు 43 స్వాధీనం చేసుకున్నారు. బీపీ మెషీన్, స్టెతస్కోప్ ఒక్కొక్కటి కూడా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సామగ్రి విలువ సుమారు రూ.20 వేలుగా పోలీసులు తెలిపారు.

జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటగిరిలో పేరులేని, అనుమతి లేని క్లినిక్‌పై టాస్క్‌ఫోర్స్ బృందం దాడి చేసి కటిక మహేశ్‌రావు (43)ను అదుపులోకి తీసుకుంది. బీఏ చదివిన అతను ఎలాంటి వైద్య అర్హత లేకుండానే క్లినిక్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఒక్కో రోగి నుంచి రూ.50-100 వరకు తీసుకుంటూ రోజుకు 40--50 మంది వరకు వైద్యం చేస్తున్నట్లు పేర్కొన్నారు. సెలైన్, గ్లూకోజ్, ఇంజెక్షన్లు ఇవ్వడంతో పాటు పక్కనే ఉన్న మెడికల్ షాపులోని మందులను రోగులకు సూచిస్తున్నట్లు గుర్తించారు.

మహేశ్‌రావు వద్ద నుంచి డిస్పో-వాన్ 3 ఎంఎల్ సిరంజీలు ఎనిమిది, 5 ఎంఎల్ సిరంజీలు 12, కత్తెరలు రెండు, బీపీ మెషీన్, డైక్లోటాల్ ఇంజెక్షన్, ఉపయోగించిన సిరంజీలు, ఇంజెక్షన్లను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సామగ్రి విలువ సుమారు రూ.5 వేలుగా తెలిపారు.

ఫిల్మ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జీఎస్‌జే నగర్‌లో ఉన్న సాయి తిరుమల క్లినిక్‌పై దాడి చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు పనుగంటి బాల నరసింహ (52)ను అదుపులోకి తీసుకున్నారు. అతను 2024 నుంచి సాయి తిరుమల మెడికల్ అండ్ జనరల్ స్టోర్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తన కుమార్తె పేరుతో క్లినిక్ ఏర్పాటు చేసి తాను వైద్యుడిగా చలామణి అవుతూ ఒక్కో రోగి నుంచి రూ.100 ఫీజు తీసుకుంటూ రోజుకు 30-40 మంది వరకు రోగులను చూస్తున్నట్లు ఆరోపించారు.

బాల నరసింహ వద్ద నుంచి డిస్పో-వాన్ 3 ఎంఎల్ సిరంజీలు ఎనిమిది, 5 ఎంఎల్ సిరంజీలు 12, కత్తెరలు రెండు, స్టెతస్కోప్, డైక్లోటాల్ ఇంజెక్షన్, హయోసిన్ బ్యూటైల్ బ్రోమైడ్ ఇంజెక్షన్, ప్రిస్క్రిప్షన్ పుస్తకాన్ని స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సామగ్రి విలువ సుమారు రూ.8 వేలుగా పోలీసులు తెలిపారు.

బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగానగర్ కూరగాయల మార్కెట్ సమీపంలోని పేరులేని క్లినిక్‌పై దాడి చేసి మొహద్ అబ్దుల్ వలీ (54)ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతను గతంలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేసినప్పటికీ వైద్య అర్హతలు లేకుండానే క్లినిక్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. రోజుకు 10--20 మంది రోగులకు చికిత్స చేస్తూ ఒక్కో రోగి నుంచి రూ.50--100 వరకు ఫీజు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు.

అబ్దుల్ వలీ వద్ద నుంచి క్లోర్‌ఫెనిరమైన్ ఇంజెక్షన్ ఒక ఉపయోగించిన బాటిల్, డెక్సామెథాసోన్ సోడియం ఫాస్ఫేట్ ఇంజెక్షన్ ఒక ఉపయోగించిన బాటిల్, బీ-కాంప్లెక్స్ ఇంజెక్షన్లు ఐదు, పారాసిటమాల్ ఇంజెక్షన్లు ఐదు, ఎల్డర్‌విట్-12 ఇంజెక్షన్లు నాలుగు, మిథైల్‌కోబాలమిన్ ఇంజెక్షన్ ఒకటి, జెంటామైసిన్ ఇంజెక్షన్లు ఐదు, ఒండాన్సెట్రాన్ ఇంజెక్షన్లు నాలుగు, సిరంజీలు 35, బీపీ మెషీన్ ఒకటి స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.10 వేలుగా పోలీసులు తెలిపారు.

పోలీసుల ప్రకారం.. ఈ నిందితులంతా ఎలాంటి చెల్లుబాటు అయ్యే వైద్య అర్హతలు లేకుండానే డాక్టర్లుగా చలామణి అవుతూ రోగులకు చికిత్స అందిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ చర్యల వల్ల రోగుల ప్రాణాలు, ఆరోగ్యానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉ ందని టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు.

ఆరుగురు నిందితులను ఆయా పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలకు, స్వాధీనం చేసుకున్న మందులు, ఇంజెక్షన్లు, వైద్య పరికరాలతో సహా అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. అక్రమంగా వైద్య సేవలు అందిస్తూ ప్రజల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని కమిషనర్ టాస్క్‌ఫోర్స్ స్పష్టం చేసింది.

ఈ దాడులు జూబ్లీహిల్స్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ చి. యాదేందర్ పర్యవేక్షణలో ఎస్ఐలు మహ్మద్ జాహెద్, జి. సందీప్‌రెడ్డి, డి. రవిరాజ్, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, మధురానగర్, జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, బోరబండ పోలీసుల సహకారంతో నిర్వహించారు.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

